## నయా మాల్



# హాట్ సమ్మర్.. కూల్ కూలర్!

**మండే ఎండకాలం** మొదలైంది. చల్లని మిత్రుడు.. కూలర్‌ను ఇంట్లోకి ఆహ్వానించే సమయం వచ్చేసింది. ఈ వేసవి కోసం ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ సంస్థ థామ్సన్.. సరికొత్త 'డెజర్ట్' సిరీస్ కూలర్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 28 లీటర్లు మొదలుకొని.. 150 లీటర్ల కెపాసిటీతో వివిధ మోడళ్లను అందుబాటులో ఉంచింది. మోడల్‌ను బట్టి 25 అడుగుల నుంచి 90 అడుగుల దూరం వరకూ ఎయిర్ ఫ్లో చేస్తాయివి. తక్కువ కరెంటుతో అధిక సామర్థ్యంతో పనిచేసే బీఎల్‌డీసీ మోటార్‌ను ఇందులో ఏర్పాటుచేశారు. 3డీ హనీకోంబ్, 4-వే ఎయిర్ డిఫ్లెక్షన్ సాంకేతికత వల్ల తక్కువ సమయంలోనే గదిని పూర్తిగా చల్లబరుస్తాయి. రూ.3,999 నుంచి రూ.14,999 దాకా ధర పలుకుతున్న థామ్సన్ డెజర్ట్ కూలర్లు.. thomsonhome.inలో అందుబాటులో ఉన్నాయి.




# వినేద్దాం.. బాస్!

**మనిషి** దైనందిన జీవితంలో సంగీతం ఒక భాగమైపోయింది. ముఖ్యంగా ప్రయాణాల్లో పాటలు వినడం.. ఓ మధురానుభూతిని మిగుల్చుతుంది. అయితే, పెద్దపెద్ద హెడ్‌సెట్లు పెట్టుకొని ప్రయాణాలు చేయడం కొంత ఇబ్బందికరమే! దీనికి పరిష్కారమే.. ప్రఖ్యాత బోస్ సంస్థ తయారు చేసిన 'అల్ట్రా ఓపెన్ ఇయర్ బడ్స్'. వినూత్నమైన డిజైన్‌తో వస్తున్న ఈ సరికొత్త ఇయర్‌బడ్స్.. నాణ్యతతో కూడిన ఆడియోను అందిస్తాయి. సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా, ఫ్యాషన్ బుల్‌గానూ కనిపిస్తాయి. ఒక్కసారి చార్జ్ చేస్తే.. నాలుగున్నర గంటల వరకూ పాటలు వినొచ్చు. యూఎస్‌బీ – సీ చార్జింగ్ పోర్ట్‌తో వస్తున్న ఈ బడ్స్.. కేవలం ఒక గంటలోనే పూర్తిగా చార్జ్ అవుతాయి. మెటాలిక్ ఫినిషింగ్, బ్లూటూత్ 5.3 లాంటి అదనపు ఫీచర్లతో వస్తున్న ఈ సరికొత్త బడ్స్ ధర.. రూ. 25,000. bose.com ద్వారా కొనుగోలు చేయవచ్చు.





# పడతికోసం పాదరక్షలు!

**పాదరక్షలు..** ఇప్పుడు ఫ్యాషన్ సింబల్‌గా మారిపోయాయి. నేటి తరాన్ని స్టైలిష్‌గా, ట్రెండీగా చూపించడంలో చెప్పులు, బూట్లు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. ఈ వేసవి కోసం ఫ్యాషన్ దిగ్గజం గూచీ.. సరికొత్త హైహీల్ లోఫర్స్ కలెక్షన్‌ను తీసుకొచ్చింది. గూచీ సంస్థ క్రియేటివ్ డైరెక్టర్ సబాటో డి సర్నో డిజైన్ అందించగా.. పూర్తి హ్యాండ్‌మేడ్‌గా ఈ లోఫర్స్ రూపుదిద్దుకున్నాయి. 100శాతం లెదర్‌తో తయారైన ఈ లోఫర్స్.. సందర్భాలను బట్టి అన్ని రకాల దుస్తులకూ మ్యాచ్ అవుతాయి. పార్టీలు, ఆఫీస్‌లకే కాదు.. సంప్రదాయ దుస్తులపైనా వీటిని ఎంచక్కా తొడిగేయవచ్చు. రూ.1,28,600 ధర పలుకుతున్న గూచీ లోఫర్స్‌ను gucci.com ద్వారా కొనుక్కోవచ్చు.



# లైట్స్ ఆఫ్.. సినిమా ఆన్!

**కరోనా..** అన్నిటినీ మార్చేసింది. అన్ని రంగాలపైనా ప్రభావం చూపింది. ప్రధానంగా.. సినిమా థియేటర్లను పెద్దదెబ్బ కొట్టింది. దీంతో ఇంట్లోనే ఓ గదిని సినిమా హాల్‌లా మార్చుకునే వారి సంఖ్య పెరుగుతున్నది. అలాంటి ఔత్సాహికుల కోసం దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం ఎల్‌జీ.. సినీబీమ్ క్యూ4కే ప్రొజెక్టర్‌ను రూపొందించింది. మినిమలిస్టిక్ డిజైన్‌తో వస్తున్న ఈ పోర్టబుల్ ప్రొజెక్టర్.. పాత ఫ్యాషన్ మూవీ కెమెరాలా కనిపిస్తుంది. 120 అంగుళాల స్క్రీన్‌పై.. 4కే అల్ట్రాహెచ్‌డీ వీడియోను అందిస్తుంది. బ్లూటూత్, హెచ్‌డీఎంఐ, యూఎస్‌బీ– సీ ద్వారా కంప్యూటర్/ ల్యాప్‌టాప్‌ను దీనికి కనెక్ట్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ స్క్రీన్ షేర్, యాపిల్ ఎయిర్ ప్లే, మిరాకాస్ట్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని కంటెంట్‌నూ నేరుగా స్క్రీన్‌పై ప్రొజెక్ట్ చేసుకోవచ్చు. వీడియోపరంగానే కాదు.. ఆడియో పరంగానూ అలరించడానికి ఇందులో 3వాట్స్ మోనో స్పీకర్లను ఏర్పాటు చేశారు. ఇవి 360 డిగ్రీలలో అద్భుతమైన ధ్వనిని అందిస్తాయి. కేవలం ఐదు అంగుళాల ఎత్తు, 1.3 కిలోల బరువుతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లగలిగే ఈ పోర్టబుల్ ప్రొజెక్టర్ ధర.. రూ.1,10,000. అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో లభిస్తుంది.

